

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 28 డిసెంబర్ 2025 పేజీలు : 04

# చాకర్లపల్లి రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి

- జాతికి అంకితం చేసిన కేంద్ర మంత్రి సోమన్న
- కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రజాభివృద్ధి
- ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు ప్రాంత అభివృద్ధికి ఊతం : మంత్రి సవిత ,ఎంపీ బీకే పార్థ





శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి సోమన్న మంత్రి సవిత ఎంపీ బికే పార్థ , సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి సోమన్న మంత్రి సవిత ఎంపీ బీకే పార్థ

**సోమందేపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త.**
మండలంలోని పునరాభివృద్ధి చేయబడిన చాకర్లపల్లి రైల్వే స్టేషన్‌ను రైల్వే , జలశక్తి కేంద్ర సహాయమంత్రి వి.సోమన్న శనివారం ప్రారంభించి జాతికి అంకితం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత , జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారధి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, చాకర్లపల్లి రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి ద్వారా ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ అభివృద్ధి స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, ప్రాంత ఆర్థికసామాజిక పురోగతికి గణనీయంగా దోహదపడుతుందని పేర్కొన్నారు. కేంద్రం–రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మౌలిక వసతుల అభివృద్ధి నిరంతరంగా కొనసాగుతోందని తెలిపారు. పెనుకొండ పట్టణం చారిత్రక ప్రాధాన్యతతో పాటు వేగంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో,పెనుకొండ రైల్వే స్టేషన్‌ను ఆధునీకీకరించి అప్‌గ్రేడేషన్ చేయాలని కేంద్ర మంత్రిని మంత్రి సవిత కోరారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, ఇప్పటికే మంజూరైన చాకర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని రోడ్ ఓవర్ బ్రిడ్జి (క్ష్నీతీ) పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.పెనుకొండ (ఆంధ్రప్రదేశ్) నుంచి పావగడ (కర్ణాటక) వరకు కొత్త రైల్వే లైన్ ఏర్పాటు దిశగా సర్వే నిర్వహించి అనుమతి ఇవ్వాలని కోరుతూ, ఈ రైల్వే లైన్ ద్వారా రెండు రాష్ట్రాల మధ్య రవాణా, వాణిజ్య కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. అదేవిధంగా, పెనుకొండ ప్రజల ప్రయాణ సౌకర్యాల దృష్ట్యా బసవ ఎక్స్‌ప్రెస్, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్, యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను పెనుకొండ రైల్వే స్టేషన్‌లో నిలుపుదల చేయాలని కేంద్ర మంత్రి వి. సోమన్న ని మంత్రి సవిత ప్రత్యేకంగా విన్నపించారు.ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ ఉన్నతాధికారులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సిడబ్ల్యూసి సమావేశంలో ఎన్.రఘువీరారెడ్డి







ఢిల్లీలో శనివారం జరిగిన సిడబ్ల్యూసి సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు పాల్గొన్న మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి దృశ్యాలు

**అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో**
దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం (సిడబ్ల్యూసి) సమావేశం శనివారం జరిగింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధినేత మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీతోపాటు సిడబ్ల్యూసి సభ్యుడి హోదాలో మాజీ మంత్రి ఎన్.రఘువీరెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సమావేశంలో దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను చర్చించడంతోపాటు ఆ సమస్యల పరిష్కారం కోసం పార్టీ బలోపేతం కోసం అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ముఖ్యంగా గతంలో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని దేశ వ్యాప్తంగా అమలుకు శ్రీకారం చుట్టడం, ఆ కార్యక్రమాన్ని అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలోనే లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుతోపాటు నిబంధనలను మార్చడం రాష్ట్రాలపై భారం వేయడం తదితర చర్యలను ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం చేపట్టడంపై సిడబ్ల్యూసి సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసిందని జాతీయ ఉపాధి హామీ పథకంపై తగిన పోరాటానికి సన్నద్ధం కావాలని ఆ సమావేశంలో పలువురు కాంగ్రెస్ అగ్రనేతలు అభిప్రాయ పడినట్లు సమాచారం.

# కూటమి తోనే మత్స్యకారుల సంక్షేమం సాధ్యం

- ప్రాంత అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తాం - భైరవాణి తిప్ప ప్రాజెక్టులో రికార్డ్ స్థాయిలో చేపల ఉత్పత్తి
- బిటిపిలోకి 10.4 లక్షల చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే కాలవ





భైరవానితిప్ప ప్రాజెక్టు లోకి చేపలు పిల్లల వదులుతున్న ఎమ్మెల్యే కాలవ, కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు రైతులు

**గుమ్మఘట్ట డిసెంబర్ 27 ప్రభాతవార్త**
చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం, చేపల ఉత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గుమ్మగట్ట మండలం భైరవాణి తిప్ప ప్రాజెక్టులో శనివారం 10.40 లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా గ్రామంలో మత్స్యకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రస్తుత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా అనేక జలాశయాలు నీటితో కలకలాడుతున్నాయన్నారు. దాంతో ఈ ఏడాది ప్రాజెక్టుల్లో చేపల పెంపకం ఆశాజనకంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడులు మత్స్యకారులకు అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందించడంలో ఎప్పుడు సిద్ధంగా ఉంటారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్న ముఖ్యమంత్రి రాయదుర్గం నియోజకవర్గానికి సాయం చేయడంలో ముందుంటున్నారన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి అన్ని విధాన సహకారం అందిస్తున్నారన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని భైరవాణి తిప్ప ప్రాజెక్టులో 6.40లక్షల చేప పిల్లలను వదులుతుండగా ప్రస్తుత ఏడాది 10.40 లక్షల పిల్లలను వదిలినట్లు వివరించారు. వివిధ కారణాలవల్ల కొన్ని పిల్లలు మధ్యలో చనిపోయిన, లేదా వలలకు చిక్కకపోయినా కనీసం 50 పట్టుకోవడానికి వీలవుతుందన్నారు. దానివల్ల ఈ ఏడాది సుమారు రూ.26 కోట్ల విలువచేసే మత్స్య సంపద అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ నేపథ్యంలో చేపలు పట్టుకోవడానికి మత్స్యకారుల సంఖ్య కూడా పెరగాలన్నారు. ప్రాజెక్టుకు 8 కిలోమీటర్ల పరిధిలో ఉంటూ ఆసక్తి ఉన్న మత్స్యకారులు తమ పేర్లను ముందుగానే రిజిస్టర్ చేసుకోవచ్చని తెలియజేశారు. ఏడాది ఉన్న సానుకూల పరిస్థితులను ఉపయోగించుకుని అధిక లాభాలు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత అభివృద్ధితో పాటు మీ కుటుంబాలు ఆర్థికంగా బలంగా ఎదగాలన్నారు. పిల్లలను శ్రద్ధగా విద్యాలయాలకు పంపుతూ చదివించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులు ఏడి చంద్రశేఖర్ రెడ్డి ,ఆర్డీవో వసంత బాబు, తహశీల్దార్ రజాక్ వలి, ఎంపిడిఓ జయరాములు,ఎఫ్ డి వో ఆసీఫ్,జెఈ హరిష్, మండల కన్వీనర్ కాలవ సన్నన్న,మాజి కన్వీనర్ గిరి మల్లప్ప, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్నకృష్ణ, కాలువ రాజు, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు బెస్త శ్రీరాములు,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్- 1972కు సమాచారం అందించాలి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ల దృశ్యం

**శ్రీ సత్యసాయి జిల్లా, డిసెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఏవ్యక్తిఅయినా చెడులలవాట్లు, మాదకద్రవ్యాలకు బానిసైతే తన ఎదుగుదలకు తానే అడ్డుకట్టు వేసుకోవడంతో పాటు ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ బంధాలకు దూరమయ్యే అవకాశం ఉంటుందని , అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించడానికి ప్రతి పాఠశాల, కళాశాలల్లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందనీ జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ తెలియజేశారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈగిల్ అండ్ ఎన్కార్డ్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. జిల్లా స్థాయిలో కూడా మాదకద్రవ్యాలను నియంత్రించడానికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలలో అవగాహన కలిగిస్తున్నామన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. భారతదేశ అభివృద్ధిలో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న పిల్లలు టైర్ పంక్చర్ పేస్ట్, కాఫ్ సిరప్ ద్వారా మత్తుకు చేరువవుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయన్నారు. పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయులు డ్రగ్స్ వ్యతిరేకంగా సూచనలు, వీడియోలు ప్రదర్శించాలన్నారు. అదే విధంగా నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, డ్రగ్స్ ఎవరైనా తీసుకుంటున్నారని తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబరు ఫోన్ చేయాలన్నారు. 2025 లో 12 కేసులలో 32 కేజీల గంజాయి సీజ్ 51 మందిని అరెస్ట్ చేశామని, 7 వాహనాలు కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన యువత వివిధ రకాల నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. గతంలో కూడా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదక ద్రవ్యాల వ్యసనపరులకు ప్రభుత్వ ఆసుపత్రిలో రీహాబిలిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు చాలా కఠినతరంగా ఉంటాయని, డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యం కలిగి ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పోలీసు అధికారి లక్ష్మీకాంతరెడ్డి, ఈగల్ ఎస్పై శ్రీహరి, డీఈవో కిష్టప్ప, డిఆర్డిఏ పిడి నర్సయ్య, డిఐఓ సయ్యద్ ఓలా, డిఆర్డిఏ పిడి నర్సయ్య, వైద్యశాఖ వీర కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేల కోట్లతో ఏపీలో రైల్వే అభివృద్ధి పనులు

- ఇద్దరు ఎంపీల కృషితోనే వందే భారత్ స్టాపింగ్ - ఎపి లో అమృత్ కింద 73 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ - రైల్వే శాఖ సహాయ మంత్రి





పచ్చ జెండా ఊపుతున్న రైల్వే మంత్రి తదితరులు , మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సోమన్న

**హిందూపురం డిసెంబర్ 7 ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ లో వేలాది కోట్ల రూపాయల వ్యయంతో రైల్వే అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న వెల్లడించారు. కాచిగూడ-యశ్వంత్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను హిందూపూర్‌లో నిలుపుదల చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా మంత్రి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ హిందూపురం ఎంపీ పార్థసారథి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఇక్కడ వందే భారత్ రైలు స్థాపించారు అని తనను కోరారనిచెప్పారు. వారిద్దరి కృషితోనే ఈ సౌకర్యం ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రైల్వే స్టేషన్ లో ఆధునికరణ కొత్త లైన్ల ఏర్పాటు మొదలైన చేస్తున్నామని చెప్పారు. గతంలో అవిభక్త ఆంధ్రప్రదేశ్‌కు ఇంతకుముందు రూ. 886 కోట్లు మంజూరు చేయగా, 2024 25లోనే రూ.9,470కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని మంత్రి తెలియజేశారు. 1,560 కి.మీ కొత్త రైల్వే లైన్ల అభివృద్ధిలో ఉన్నాయని, 717 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు (ఆర్‌ఓబి), రోడ్ అండర్ బ్రిడ్జిలు (ఆర్‌యుబి) నిర్మించామని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల విలువైన రైల్వే ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. తిరుపతి, నెల్లూరు, విశాఖపట్నం మరియు రాజమండ్రి వంటి ప్రధాన స్టేషన్‌లతో సహా ఆంధ్రప్రదేశ్‌లోని 73 రైల్వే స్టేషన్‌లను అమృత్ భారత్ స్టేషన్ డెవలప్‌మెంట్ స్కీమ్ కింద తిరిగి అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు. హిందూపూర్ రైల్వే స్టేషన్ మరియు శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్‌లలో కూడా పునరాభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈప్రాంతంలో ప్రయాణీకుల సౌకర్యాలు, కనెక్టివిటీ మరియు రైలుసేవలను మరింత మెరుగుపరచడానికి రైల్వే మంత్రిత్వ శాఖ అవసరమైన అన్ని చర్యలను కొనసాగిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. హిందూపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి 24 కోట్ల తో చేస్తున్నామని 2026 జూన్ లోపు పూర్తి చేస్తామని మంత్రి చెప్పగా హిందూపురంలో పనులు నత్తనడకన జరుగుతున్నాయని ప్రభాత వార్త ప్రతినిధి మంత్రికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై మంత్రి సోమన్న స్పందిస్తూ త్వరితగతన పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. హిందూపూర్ పార్లమెంటు సభ్యుడు పార్థసారథి మాట్లాడుతూ హిందూపూర్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు స్టాప్ కల్పించాలనే ప్రజాప్రతినిధులు కోరిన డిమాండ్‌ను రైల్వే మంత్రిత్వ శాఖ నెరవేర్చిందని అన్నారు. ఈ నిర్ణయం వల్ల ఈ ప్రాంతంలోని పెద్ద సంఖ్యలో ప్రయాణికులకు మేలు జరుగుతుందన్నారు. స్టాప్‌పేజ్ వివరాలు కాచిగూడ- యశ్వంత్‌పూర్–కాచిగూడ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ 27 డిసెంబర్ 2025 నుండి హిందూపూర్ రైల్వే స్టేషన్‌లో ఆగుతుంది. రైలునంబర్ 20703 కాచిగూడ–యశ్వంత్‌పూర్ వందేభారత్ఎక్స్‌ప్రెస్ హిందూపూర్‌కి మధ్యాహ్నం 12:08 గంటలకు చేరుకుంటుంది మరియు 1గం.2010 గంటలకు 1.20.10 గంటలకు బయలుదేరుతుంది. యశ్వంత్‌పూర్ కాచిగూడ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ హిందూపూర్‌కు 15:48 గంటలకు వచ్చి 15:50 గంటలకు బయలుదేరుతుంది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ, మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, సుగురు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం పాలకమండలి చైర్మన్ వైసీ చంద్రశేఖర్, టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు, అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ ప్రవీణ్ కటరకి, చీఫ్ ఇంజనీర్/కన్‌స్ట్రక్షన్ ప్రేమ్ నారాయణ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

45 తులాల బంగారం, 7 కేజీలు వెండి లక్ష రూపాయలు నగదు ద్విచక్ర వాహనం స్వాధీనం-జిల్లా ఎస్పీ పి జగదీష్








విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పి. జగదీష్ , ఆభరణాలు పరిశీలిస్తున్న ఎస్పి , పోలీసులకు ప్రశంసా పత్రము ఇస్తున్న ఎస్పి

**అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 27 ప్రభాతవార్త**
అంతర్ జిల్లాలలో చైన్ స్నాచింగులు, బ్యాగ్ లిఫ్టింగ్ లు, హౌస్ బ్రేకింగులకు పాల్పడుతున్న వీరి నుండి 70 లక్షల విలువ చేసే 45 తులాల బంగారం , కేజీ వెండి, లక్ష రూపాయలు నగదు తో పాటు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేస్తున్నట్లు పోలీసులు విచారణలో వెల్లడైందని శనివారం విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ పి జగదీష్ వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా అనంతపురం, గుత్తి ,తాడిపత్రి ,కసాపురం , డిహీరే హల్లు తో పాటు అంతర్ జిల్లా కర్ణాటక గుంటూరు జిల్లాలలో కూడా దొంగతనాలకు పాల్పడుతున్నా వీరిని అనంతపురం మూడో పోలీస్ స్టేషన్ సీఐ రాజేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్డు ఎంజి పెట్రోల్ బంక్ వద్ద శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ పి పి జగదీశ్ చెప్పారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లాకు చెందిన యాదవల్లి మంజు (25) పిచ్చి గుంట్ల రామదాసు ( 24) అనే ఇద్దరి పైన 9 కేసులు ఉన్నాయన్నారు.ఈ ఇద్దరు నిందితులు మంచి స్నేహితులు. మద్యం, క్రికెట్ బెట్టింగ్, పేకాట, తదితర వ్యసనాలకు ఆలవాటుపడి అప్పులు చేశారు. ఈ అప్పులు తీర్చడానికి మరియు వ్యసనాల కొనసాగింపు కోసం ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని భావించారు. చైన్ స్నాచింగులు, బ్యాగ్ లిఫ్టింగులు మరియు తాళం వేసి ఉన్న ఇళ్ల లో చోరీ కి పాల్పడాలని వ్యూహరచన చేసుకున్నారు. పట్టణ శివారు ప్రాంతాలు, జన సంచారం లేని ప్రదేశాలలో మహిళలను టార్గెట్ చేసి చైన్ స్నాచింగులకు పాల్పడుతూ వచ్చారు. ఈ ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళ్లి అనంతపురము, తాడిపత్రి, గుత్తి, కసాపురము, డి.హీరేహల్, బుక్కరాయసముద్రం మరియు చుట్టుప్రక్కల గ్రామాల ఊరి బయట, జన సంచారం లేని ప్రాంతాలలో మహిళలను అనుసరించడం, చుట్టూ పరిస్థితులను పరిశీలించడం, అనువైన సమయంలో మహిళల మెడలో ధరించిన చైన్లను లాక్కెళ్లారు. అంతేకాకుండా బస్సుల్లో ప్రయాణీకులు లాగా జత కలిసి ప్రయాణీకులు అదమరిచి ఉన్న సమయంలో బ్యాగ్ లిఫ్టింగులకు పాల్పడుతుంటారు. అదేవిధంగా హౌస్ బ్రేకింగులకు పాల్పడ్డారు. పగలు రెక్కీ నిర్వహించి తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకుంటారు. కుదిరితే పగలు లేదంటే రాత్రివేళ ఎంపిక చేసుకున్న ఇళ్ల తాళాలు పగుల గొట్టి ఆ ఇంటిలో ప్రవేశిస్తారు. ఇంట్లో దాచిన విలువైన ఆభరణాలు, వస్తువులు, నగదు ఎత్తు కెళ్లడం వీరికి రివాజయ్యింది. ఇలా దొంగలించిన బంగారు ను విక్రయించి వచ్చిన సొమ్మును జల్సాలకు ఖర్చు చేసేవారు.జిల్లాలో చైన్ స్నాచర్లపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా వేశారు. అనంతపురము అర్బన్ డి.ఎస్.పి వి. శ్రీనివాసరావు మరియు అనంతపురం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సి సి ఎస్ ఇన్స్పెక్టర్లు .శేషగిరి,జయపాల్ రెడ్డి, రామయ్య, ఎస్పై రాజశేఖర్ రెడ్డి, అనంతపురము 3 టౌన్ ఇన్స్పెక్టర్ రాజేంద్రనాథ్ యాదవ్ మరియు సిసిఎస్ సిబ్బంది మల్లికార్జున, తిరుమలేశు, వెంగప్ప, మక్బుల్, కిరణ్, రఘునాథ రెడ్డి, వేణుగోపాల్ , రంజిత్ కుమార్, బాలకృష్ణ, జయరాం, షామీర్ మరియు అనంతపురము 3 టౌన్ పోలీసు స్టేషన్ సిబ్బంది , శ్రీధర్ మరియు రమణ, శ్రీనివాసులు లు ప్రత్యేక బృందంగా ఏర్పడి రాబడిన సమాచారంతో వీరిని అనంతపురము టౌన్, బళ్లారి రోడ్డు సర్కిల్ లో గల ఎంజి పెట్రోల్ బంకు వద్ద శనివారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. జగదీష్ పోలీసు బృందాలకు రివార్డ్ లు ఇచ్చి అభినందించారు.

# పాడుబడ్డ భవనంలో బయటపడ్డ బ్యాలెట్ బాక్సులు..!

-సంవత్సరాలుగా నిర్లక్ష్యంగా వదిలేయడంతో తుప్పుపట్టిపోయిన దైన్యం

-మరీ ఇంత దారుణమైతే ఎలా అంటు రెవెన్యూశాఖ వైఖరిపై విమర్శలు



బ్యాలెట్ బాక్సులు బయటపడిన పాడుపడిన భవనం



తుప్పుపట్టిపోయిన ఇనుప బ్యాలెట్ బాక్సులు

**ఉరవకొండ, డిసెంబరు 27 ప్రభాతవార్త**
నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంకు సమీపంలో సబ్‌జైలుకు పక్కనగల పాడుబడ్డ రెవెన్యూ శాఖకు చెందిన పాత భవనంలో ఇనుప బ్యాలెట్ బాక్సులు శనివారం బయటపడ్డాయి. వినియోగంలో లేని సబ్‌జైలును రెవెన్యూ రికార్డులను భద్రపర్చుకోవడానికిగాను రెవెన్యూశాఖ వినియోగించుకునే క్రమంలో తమ సిబ్బందితో సబ్‌జైలుతోపాటు చుట్టుప్రక్కల ప్రదేశాల్లో వ్యర్థాలు, పిచ్చి మొక్కలను శనివారం శుభ్రం చేయించగా పదుల సంవత్సరాలుగా నిరూపయోగంగా వదిలేయగా పైకప్పు కూలిపోయి అధ్వాన్నంగా మారి విషకీటకాలు, పిచ్చిమొక్కలకు నిలయంగా మారిన పాడుబడ్డ భవనంలో బ్యాలెట్ బాక్సులు బయటపడ్డాయి. అయితే వాటిని రెవెన్యూ అధికారులు, సిబ్బంది చూసీచూడనట్లుగానే అలాగే వదిలేసి తమపని తాము చేసుకోవడం కనిపించింది. ఎప్పుడో ఎన్నికల ప్రక్రియ పూర్తీ అయిన అనంతరం వాటిని అక్కడ భద్రపర్చి మళ్లీ వాటి గురించి పట్టించుకోకుండా వదిలేసినట్లు స్పష్టమౌతోంది. దీంతో బ్యాలెట్ బాక్సులు తుప్పుపట్టిపోయి అధ్వాన్నమైన స్థితిలో కనిపించాయి. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఎన్నికలను ఈవీఎంలు (ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు) వాడుకలోకి రాకముందు కొన్ని పదుల సంవత్సరాలపాటు ఇనుప బ్యాలెట్ బాక్సులనే వినియోగిస్తూ వస్తున్న విషయం తెలిసిందే. నేటి ఆధునిక సమాజంలోనూ సార్వత్రిక ఎన్నికలకు మాత్రమే ఈవీఎంలను వినియోగిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలకు ఇనుప బ్యాలెట్ బాక్సులనే వినియోగిస్తూ వస్తున్నారు. వచ్చే ఏడాది మార్చిలోపు స్థానిక సంస్థల ఎన్నికలు సైతం పూర్తీ కావాల్సిన పరిస్థితులు ఉండగా ఎన్నికల నిర్వహణకు ఇనుప బ్యాలెట్ బాక్సులను వినియోగించక తప్పదు. ఇలాంటి పరిస్థితుల్లో రెవెన్యూశాఖ అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా భద్రపర్చుకోవాల్సిన అవసరం ఉండగా ఎందుకూ పనికిరాని వస్తువులుగా నిర్లక్ష్యంగా పాడుబడ్డ భవనంలో వదిలేయడం విమర్శలకు తావిస్తోంది. ఎవరో పొరపాటు చేశారనుకున్నా బ్యాలెట్ బాక్సులు బయటపడినపుడైనా వాటిని వినియోగించుకోవడానికి వీలుగా మరమ్మతులు, శుభ్రం చేయించాలన్న ఆలోచనే లేకుండా పట్టించుకోకుండా తమపని తాము చేసుకొంటూ పోవడం నిర్లక్ష్యానికి పరాకాష్టగా చెప్పవచ్చు. జిల్లా కలెక్టర్ ఈ నిర్లక్ష్యంపై స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

02ATP27_02ATP27.qxd 27-12-2025 PM 10:41 Page 1



# వయోజనుల టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం



టెన్నిస్ ఆడుతున్న చైర్మన్, కమిషనర్

**హిందూపురం డిసెంబర్ 27 ప్రభాతవార్త**

హిందూపురం ప్రాంతంలో తొలిసారి వివిధ రాష్ట్రాలకు చెందిన జట్లతో వయోజనుల టెన్నిస్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. హిందూపురం పట్టణంలో తహసీల్దార్ కార్యాలయంలో హిందూపురం టెన్నిస్ క్లబ్ ఆధ్వర్యంలో, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సభా అధ్యక్షతన ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ను మున్సిపల్ పర్సన్ కి రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిలు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీలు ప్రారంభించి నారు. అసోసియేషన్ అధ్యక్షులు రాజ్యలక్ష్మి మోహన్, నెట్టెప్ప తదితరుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇది ప్రపంచవ్యాప్తంగా ఆడే ఒక ప్రసిద్ధ ఆట. ప్రతి రోజు టెన్నిస్ ఆట ఆడడం వలన టెన్నిస్ ఆడటం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం, ఎముకల బలం, గుండె ఆరోగ్యం మెరుగుపడతాయి, బ్యాలెన్స్ పెరుగుతుంది, సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి, ఇది పూర్తి శరీర వ్యాయామం, కేలరీలను బర్న్ చేస్తుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుందని, పుర ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, కొండా రెడ్డి, నగేష్, నరసింహా రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు అమరనాథ్ , భాస్కర్ (బాచి), డైమండ్ బాబా, అజ్మతుల్లా, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**డి.హీరేహాళ్ డిసెంబరు 27 ప్రభాతవార్త:**



ప్రసిద్ధి చెందిన మురడి ఆంజినేయస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేయించి ముక్కలు తీర్చుకున్నారు. శనివారం డి.హీరేహాళ్ మండలం మురడి గ్రామంలో భక్తులు ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునే ప్రధాన అర్చకులు రామాంజినేయులు అర్చకులు పవన్ స్వామితో కలిసి మూల విరాటును ప్రత్యేకంగా అలంకరించి సుప్రభాతసేవతో స్వామివారి పూజలు ప్రారంభించారు. స్వామివారికి పుష్పాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. భక్తులు స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు అనంతరం ఆంజనీపుత్రుడికి మొక్కులు తీర్చుకున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు సరిహద్దునన్ను కర్ణాటకలోని పలు ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కలు తీర్చుకున్నారు.

## సిఐటియు మహాసభలు జయప్రదం చేద్దాం

**రాయదుర్గం డిసెంబర్ 27ప్రభాతవార్త**

సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ తలపెట్టిన జీపు జాత నేడు రాయదుర్గం పట్టణానికి చేరుకోవడం జరిగింది. స్థానిక వినాయక కూడలి నందు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున అధ్యక్షతన బహిరంగ సభను ఏర్పాటు చేశారు, ఈ సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ జీపు జాతర ఉద్దేశించి మాట్లాడారు. అధ్యక్షులు ఆర్ వి నాయుడు కోశాధికారి నాగమణి జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు ప్రజానాట్యమండలి కళాకారులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున, సీనియర్ నాయకులు నాగరాజు మున్సిపల్ యూనియన్ నాయకులు రాము, అంగన్వాడి యూనియన్ నాయకులు రాధమ్మ గోవిందమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానానికి లక్ష రూపాయలు విరాళం

**హిందూపురం టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త**



భక్తులకు బిక్ష వడ్డిస్తున్న రామనందన్, డి,ఇ రమేష్

హిందూపురం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే నిత్య అన్నదాన కార్యక్రమానికి లేపాక్షి ఆలయ చైర్మన్ రామనందన్ శనివారం లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన మండల పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారణ భక్తులకు బీక్ష వడ్డించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ నంబూరి శంకర్, గురు స్వామి రవి ఠాకూర్, రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమోహన్ యాదవ్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బంగారం నగదు వెండి దోచుకెళ్లిన దుండగులు

**కనేకల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త**



జాగిలాలతో పరిశీలిస్తున్న సిఐ వెంకటరమణ

కనేకల్లు మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా గల అబ్దుల్ లతీఫ్ ఇంటి తాళాలు పగలగొట్టి బంగారు వెండి నగదు దోసెకెళ్ళిన దుండగులు. ఇంటి యజమాని లతీఫ్ వాళ్ళ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గత రెండు రోజుల క్రితం లతీఫ్ భార్య చిన్నాయన వజ్రకరూరులో మరణించడంతో చూడడానికి వెళ్లి అలాగే హైదరాబాద్ కి వెళ్ళమని తెలిపారు. తిరిగి వచ్చేసరికి ముందు తలుపులు తీయగా వెనక తలుపులు పగలగొట్టి చోరీ జరిగినట్లు గుర్తించామని తెలిపారు. బంగారు వెండి నగదు ఇంటి పట్టా మరియు పాస్ పుస్తకం దొంగలు దోచుకెళ్ళినట్లు వారు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని సీఐ వెంకటరమణ ఇంచార్జ్ ఎస్సై నబీరసూల్ పరిశీలించి డాగ్స్ స్క్వాడ్ రప్పించి విచారణ ముమరం చేపట్టారు. ఇది స్థానికుల పనేనని అనుమానిస్తున్నట్లు వారు తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గుత్తిలో ఘనంగా ఉరుసు మహోత్సవం

**గుత్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



మసీదులో ఈశ్వర్ భోజనం వడ్డిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని జామియా మసీదులో శనివారం హజరత్ కాజా గరీబన్ బందే నవాజ్ 814వ ఉరుసు మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ముస్లిం పెద్దలతో కలిసి ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు ఆయన స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో దండియా మహమ్మద్‌షఫీ, హెచ్‌ఎం రసూల్, స్టోర్ డీలర్ దాదు, గుత్తి ఆర్‌ఎస్ రియాజ్, ముల్లా బషీర్, కోనంకి కృష్ణ, మహబూబ్‌బాషా, హసన్‌అహ్మద్, ముస్లిం మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య అయ్యప్ప మండల పూజ

**హిందూపురం డిసెంబర్ 27 ప్రభాతవార్త**



ప్రత్యేక అలంకరణలో అయ్యప్ప స్వామి



గరుడ పక్షిని చూస్తున్న భక్తులు

పట్టణంలోని కిరికెట్‌తో పాటు బెంగళూరు రోడ్లో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయాల్లో శనివారం మండల పూజా మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. హిందూపురం ప్రాంతంలో తొలి ఆలయంగా గుర్తింపు పొందిన కిరికేరా మణికంఠ ఆలయంలో వేడుకలు భారీగా నిర్వహించారు. బెంగళూరు ప్రాంతం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన పుష్పాలతో మూలవిరాట్ను అలంకరించారు. తదుపరి అయ్యప్ప భజనలతో ఆప్రాంతం మారుమోగింది. కలశాభిషేకం సందర్భంగా ప్రతిఏటా మహావిష్ణువు వాహనమైన గరుడ పక్షి ఆలయం పై భాగాన మూడుసార్లు ప్రదక్షిణ చేయడం ఆనవాయితీగా ఉందని భక్తుల విశ్వాసం. ఇదే క్రమంలో ఈ ఏడాదికూడా గరుడపక్షి ఆలయం పై మూడు మార్లు తిరగడంతో స్వామియే శరణమయ్యప్ప అనే నినాదాలు మిన్నంటాయి. మహా మంగళహారతి తర్వాత భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి, హనుమంత రెడ్డి తోపాటు ఆలయ కమిటీ చైర్మన్ సడి అప్పన్, గురుస్వామి జిటి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ మూర్తి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా బెంగళూరు రోడ్డు ఆలయంలో జరిగిన వేడుకల్లో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ లక్ష రూపాయలు విరాళం అందజేశారు. మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్ నేతృత్వంలో వేడుకలు వైభవంగా జరిగాయి.

## అంకంపల్లి బూదిగుమ్మ రామసాగ్రం కాలువపల్లిలో గ్రామ సభలు

**బెలుగుప్ప, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



గ్రామ సభలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలో శనివారం తహశీల్దారు అనిల్‌కుమార్, రీ సర్వే తహశీల్దారు గురుబ్రహ్మ ఆధ్వర్యంలో అంకంపల్లి, బూదిగుమ్మరామ సాగ్రం, కాలువపల్లి లో రైతులకు సంబంధించిన భూములపై రీ సర్వే చేస్తామనిన గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓ ఎరిస్వామి, మధుసూధన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ జన్మదిన వేడుకలు

**ధర్మవరంటౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త**



కార్యకర్తల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న హరీశ్ బాబు

పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో, ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో, దిమ్మెల సెంటర్లో, కాలేజ్ సర్కిల్లో ధర్మవరం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్డీఏ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ డి ఏ కార్యాలయం లో కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని హరీష్ బాబు కుజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హరీష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల ప్రేమ, ప్రజల ఆశీర్వాదాలే నా బలం అన్నారు, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ధర్మవరం అభివృద్ధికి, ప్రజల సేవకు అంకితభావంతో పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ అధ్యక్షులు చంద్ర, గొట్లూరు చంద్ర,సాకే ఓబులేసు,పోతుకుంట రాజు,బిల్లే శ్రీనివాసులు, సొమ్లా నాయక్, చిన్న లింగమయ్య, గంగాధర, వేణు, ఓం ప్రకాష్,పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, షరీఫ్,ప్రవీణ్, మల్లి, సునీల్,ధర్మవరం బిజెపి నాయకులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయదుర్గం అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**రాయదుర్గం రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త**



సీసీ రోడ్డుకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ

రూ.30 కోట్ల నరేగా నిధులతో సీసీ, తారు రోడ్లు.సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన కాలవ శ్రీనివాసులు. రాయదుర్గం నియోజకవర్గం లో ఏడాదిన్నర కాలంలో రూ.30 కోట్ల నరేగా నిధులతో సిసి,తారు రోడ్లు నిర్మించినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం మండల పరిధిలో రామకృష్ణ వృద్ధాశ్రమంలో శనివారం ఆయన సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పల్లె పండగ పేరుతో పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గత ఏడాది సంక్రాంతి సందర్భంగా పెద్ద ఎత్తున సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలోనే రూ.18.85 కోట్ల పనులను చేపట్టడం జరిగిందనీ, పల్లె పండుగ 2 పేరుతో మరో రూ.8.35 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమన్నారు. తాజాగా రూ.2.70 కోట్ల ఖర్చుచేసే సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేసామన్నారు. వివిధ గ్రామాల్లో చేపడుతున్న 74 పనులను ఈరోజు రాయదుర్గం రూరల్ మండలంలో భూమిపూజచేశామని తెలియజేశారు. మొత్తం మీద ఏడాదిన్నర కాలంలో రూ.30కోట్ల సిసి,తారురోడ్లనిర్మాణానికి ఉపాధి హామీ పథకంకింద మాత్రమేచేపట్టినట్లు వివరించారు. ఇతర నియోజకవర్గాల కంటే మనకు ఎక్కువనిధులిస్తూ ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు రాయదుర్గం నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రబాబు ఆశీస్సులతో రానున్న మూడున్నర సంవత్సరాల కాలంలో పెద్ద ఎత్తున అభివృద్ధికార్యక్రమాలకు నిధులుతీసుకొచ్చి రాయదుర్గం నియోజకవర్గం ముందుకు నడిపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, వాల్మీకి సిద్దప్ప, కాటా వెంకటేశులు, సోము,రాజశేఖర్, వన్నూరుస్వామి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవల నాణ్యత పెంచాలి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్..




అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి(కలెక్టరేట్), డిసెంబరు 27, ప్రభాతవార్త**

క్షేత్రస్థాయిలో అన్ని శాఖలు ప్రభుత్వ సేవల నాణ్యత పెంచాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్‌ఎస్ హాలులో జిల్లా వ్యాప్తంగా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై పంచాయతీ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, సర్వే, జిఎస్డబ్ల్యూఎస్, డిఆర్డిఏ, డ్వామా, మున్సిపల్ తదితర శాఖలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజాభిప్రాయం మెరుగుదల, స్వామిత్వ పథకం, పన్నుల వసూలుపై కార్యాచరణ ప్రణాళిక,పీఆర్ 1 అనుసరణ, నీటి ట్యాంకుల నిర్వహణ, పత్రికలలో ప్రతికూల వార్తలు, ఎస్‌డబ్ల్యూపీసీ, సీఏస్‌సీ సేవలు, నరేగా పనులు, కంపోస్ట్ పిట్లు, వీధి దీపాల నిర్వహణ, వీధి కుక్కల సమస్య, ఇతర ముఖ్య అభివృద్ధి పనులు అమలు వాటి పురోగతిపై సమగ్రంగా కలెక్టర్ సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతిఅధికారి కృషిచేయాలన్నారు. ప్రతి శాఖ అధికారి తమ పరిధిలోని అంశాలపై పూర్తి స్థాయి సమాచారం కలిగి ఉండాలి. ఇందుకు సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఏర్పడేలా అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలనిలన్నారు. స్వామిత్వపథకంకింద ఆస్తిహక్కుల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని, పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యంవహిస్తే బాధ్యతవహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. గ్రామాల్లోని నీటిట్యాంకుల శుభ్రత,నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతికూల వార్తలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రిజాయండర్ సమర్పించాలని, వాస్తవాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ప్రతి మండలం, గ్రామంలో ఎస్డబ్ల్యూపిసి సరిగా పనిచేయాలి. అలాగే స్వచ్ఛ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని, కంపోస్ట్ పిట్ల నిర్మాణం, వినియోగాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిపిఓ సమత, డిఆర్డిఏ పిడి నరసయ్య, జెడ్పి డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, జీఎస్డబ్ల్యూఎస్ అధికారి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, డ్వామా, జిల్లాలోని డీడీఓలు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు (పీఆర్ , జీఎస్‌డబ్ల్యూఎస్), ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈలు, ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారికి మరమ్మత్తులు ప్రయాణానికి తొలగిన అడ్డంకులు





రహదారికి ఇరువైపులా తొలగించిన కంపచెట్లు , సరిహద్దు లింక్ రోడ్డు మరమ్మతులకు మట్టి వేస్తున్న దృశ్యం

**డి.హిరెహాళ్ డిసెంబరు 27 ప్రభాతవార్త**

ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు లింక్ రోడ్డుకు మరమ్మత్తులు కల్పించడంతో సుఖవంతమైన ప్రయాణానికి సుగుమమైంది. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు స్థానిక నాయకులు, అధికారులు గుంతల మయమైన రోడ్డును మట్టితో పూడ్చి రోడ్డుకు ఇరువైపుల రోడ్డును కప్పేసిన కంప చెట్లను తొలగించి ప్రయాణానికి అడ్డంకులు తొలగించారు. అనంతపురం జిల్లా డి.హిరెహాళ్ మండల కేంద్రం నుండి బళ్లారి జిల్లా కర్ణాటక బసాపుర గ్రామం కు వెళ్లే సరిహద్దు లింక్ రోడ్డుకు మండల ప్రజాపరిషత్‌నిధులతో మరమ్మ త్తులు కల్పించారు. నాలుగుకిలోమీటర్ల ఈ లింక్ రోడ్డుకు మండల ప్రజాపరిషత్ నిధులనుండి రూ. 2లక్షల నిధులు మంజూరుచేసినట్లు ఎంపీడీ వో దాస్ నాయక్‌చెప్పారు. డి.హిరెహాళ్‌మండల ప్రజలతో పాటు కర్ణాటకప్రాంతం బసాపుర తదితర గ్రామాల ప్రజలుఎలాంటి ఇబ్బందులు లేకుండ ప్రయాణం సాగిస్తున్నారని ఈ విషయం ప్రజలు తమతో మాట్లాడుతూ ప్రయాణం సౌకర్యవంతంగా సాగుతోందని ఆనందం వ్యక్తం చేశారని ఎంపీడీవో చెప్పారు. నాణ్యత పాటించి రహదారికి మరమ్మతులు కల్పించడం జరిగిందని ప్రస్తుతం ఈ రహదారిపై కర్ణాటక బళ్లారి డిపోకు చెందిన బస్సులు ప్రయాణిస్తుండడంతో కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల ప్రయాణికులకు ప్రయాణ ఇబ్బందులు తొలిగాయని ఎంపీడీవో తెలిపారు. ఈ రహదారి మండల కేంద్రం నుండి కర్ణాటక ప్రాంతాలైన బసాపుర మీదుగ గుడేకోటే, కూడ్లిగి, అర్పణహళ్లి, కొట్టురు, తోరనగల్లు, తదితర ప్రాంతాలకు వెళ్తుంది.

**"రోడ్డు వేసినందుకు అభినం దనలు.. అమరేగౌడ"** : గతంలో ఈ రోడ్డుపై ప్రయాణం చాలా దుబ్బరంగా ఉండేదని పెద్ద గుంతలతో దర్శనమిచ్చేదని నాలుగు కిలోమీటర్ల ప్రయాణంకు కారులో గంట ముప్పైగా ప్రయాణించేవారమని ప్రస్తుతం ఆ ఇబ్బందులు లేవన్నారు.



రహదారికి మరమ్మత్తులు కల్పించాలని తెదేపా నాయకుడు రాష్ట్ర వైశ్యులు కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్ళి రాజు ను కోరగ ఆయన స్పందించి అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించి రహదారికి మరమ్మతులు చేయించి నందుకు ఆయనకు, అధికారులకు ప్రయాణకుల తరపున ధన్యవాదములు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు.

**"రోడ్డు నాణ్యంగా వేశారు.. వసికేరప్ప, : తాలూకా పంచాయతీ మెంబర్, బసాపుర, కర్ణాటక"** : గుంతలు పడి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారిన ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు లింక్ రోడ్డుకు నాణ్యతతో కూడిన మరమ్మత్తులు చేయించినందుకు రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకు, డి.హిరెహాళ్ మండల నాయకులకు తో పాటు రాష్ట్ర ఆర్య వైశ్యులు కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్ళి రాజు కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ రహదారిపై ప్రాణానికి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో తాను డి.హిరెహాళ్ నాయకుల దృష్టికి తీసుకెళ్లి రహదారికి మరమ్మత్తులు కల్పించాలని కోరడం జరిగిందన్నారు. అందుకు సుముఖత వ్యక్తం చేసిన స్థానిక నాయకులు అధికారులతో చర్చించి తక్షణం మరమ్మత్తులు కల్పించడం ఆనందదాయకమని ఈ రహదారి మరమ్మత్తులతో ఇరు రాష్ట్రాల సరిహద్దు గ్రామాల వాణిజ్య, ఆర్థికపరమైన వ్యవహారాలు, ఇతర అభివృద్ధికి దోహదమని ఆయన పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో ఈ రహదారిని ఆరు రోడ్డుగా మార్చి ప్రయాణానికి మరింత సులువు చేయాలని మండల కేంద్రంలో ఈ మధ్యనే జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలువను కోరగ అందుకు ఆయన సుముఖత వ్యక్తపరిచారని ఆయన తెలిపారు. ఈ సరిహద్దు లింక్ రోడ్డు కర్ణాటకలోని తోరనగల్లు, కొట్టురు, అర్పణహళ్లి తదితర ప్రాంతాలను కలుపుతుందని ఆయన చెప్పారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టడమే లక్ష్యం

**-డిసెంబరు 31 నుండి జనవరి 4 వరకు విశాఖలో సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభ**

**-జీపుజాతలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.వి.నాయుడు, కె.నాగేంద్రకుమార్**



ఉరవకొండకు చేరిన జీపుజాతలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగేంద్రకుమార్

**ఉరవకొండ, డిసెంబరు 27 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక, రైతు, కౌలు రైతుల వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడమే లక్ష్యమని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.వి.నాయుడు, కె.నాగేంద్రకుమార్ అన్నారు. ఈనెల 31వ తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 4 వరకు విశాఖపట్టణంలో జరిగే సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన జీపుజాత శనివారం ఉరవకొండకు చేరుకుంది. ఈ సందర్భంగా వారితోపాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యానంతరం కార్మికవర్గం ఎన్నడూ లేనంతగా నేడు తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లకు కొమ్ముకాసి కార్మిక ఉద్యమాలను అణచివేస్తున్నాయన్నారు. కార్మికులకు సంబంధించి ఏఒక్కసమస్యను పరిష్కరించకుండా తీవ్రనిర్లక్ష్యం చేస్తున్నాయని వాపోయారు. ఒకవైపు ధరలుఆకాశాన్ని అంటుతుంటే జీతాలు పాతాళంలో ఉన్నాయని, అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ల ఆస్తులు వందల రెట్లు పెరుగుతుంటే దేశంలో అసమానతలు, పేదరికం, నిరుద్యోగం ఎన్నడూ లేనంత స్థాయికి దిగజారాయన్నాని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు జీతాలు పెంచం, జీవితాంతం పనిచేసినా పర్మినెంట్ చేయం, విశాఖ స్టీల్ ప్లాంటుతో సహా అన్ని ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తాం లేదా మూసేస్తాం, పెన్షన్ నామమాత్రం చేస్తాం, సాధించుకున్న హక్కులను, లేబర్‌కోడ్స్ పేరుతో తొలగిస్తాం, సంఘాలుపెట్టనివ్వం, సమ్మెలు చేయనివ్వం వంటి తప్పుడు విధానాలను అమలు చేస్తున్నాయన్నారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు తిండిపెట్టే ఉపాధిహామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ధ్వంసంచేసి పొట్టకొట్టిందన్నారు. వీటన్నింటినీ తిప్పికొట్టడమే లక్ష్యంగా మహాసభలు జరుగుతున్నాయని కార్మిక, కర్షక, రైతు, వ్యవసాయ కార్మిక, కూలీలు పెద్దఎత్తున తరలివచ్చి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు నాగమణి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, కౌలు రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ముష్టూరు వెంకటేశులు, రైతు సంఘం మండల కార్యదర్శి శ్రీనివాసులు, హమాలీ యూనియన్ నాయకులు గోవిందు, గోపాల్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో మహిళ వృద్ధాశ్రమం ప్రారంభోత్సవం

**దైవజనులు సంపత్ విజయ్ కుమార్ సువార్త ప్రార్థనలతో ప్రారంభం**

**కళ్యాణదుర్గం డిసెంబర్ 27 ప్రభాతవార్త**



మహిళ వృద్ధాశ్రమం నిర్వాహకులు డాక్టర్ చింతన్న దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

విశ్రాంత డాక్టర్ చింతన్న, శోభారాణి దాతృత్వంతో మహిళ వృద్ధుల కోసం ఆశ్రమాన్ని నిర్మించడం ప్రశంసనీయమని దైవజనులు సంపత్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కళ్యాణదుర్గం పట్టణములోని రాయదుర్గం అనంతపూర్ బైపాస్ రహదారిలో డాక్టర్ చింతన్న కుటుంబ సభ్యులు నిర్మించిన నూతన ఆశ్రమ భవనాన్ని సువార్త ప్రార్థనలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాలూకా పాస్టర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు చల్లా కిషోర్ కుమార్ చౌదరి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తలారి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మారుతమ్మ మాట్లాడుతూ కుటుంబంలో అందరినీ తల్లి ప్రేమతో ప్రేమించి పోషించిన మహిళలకు వృద్ధాప్యంలో ఆదరణ తగ్గడం బాధాకరమని, పెద్ద ఉద్యోగాలలో స్థిరపడిన కొడుకులు, కూతుర్లు ఉన్నప్పటికీ అనాథలుగా ఒంటరిగా మిగిలిపోవడం, చివరకు వృద్ధాశ్రమాలలో చేరవలసిన పరిస్థితులు సమాజంలో నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ చింతన్న సుదీర్ఘకాలం వైద్య వృత్తిలో ఆరోగ్య సేవలు అందించి తాను 80 సంవత్సరాల వృద్ధాప్యంలో ఉన్నప్పటికీ మహిళల కోసం ప్రత్యేకంగా వృద్ధాశ్రమాన్ని నిర్మించడం గొప్పతనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ దేశం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో వేగవంతమైన జీవన శైలిలో తల్లితండ్రులను కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రిటైర్డ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేక వృద్ధాశ్రమాన్ని నిర్మించడం మంచి ఆలోచనని స్వాగతిస్తూ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం తరఫున సహకరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగారెడ్డి, రాజశేఖర్ చౌదరి, పాస్టర్లు పాల్, చార్లెస్ నాయక్, ఐజైయ్యా,ఓబులరాజు, లింగ ప్రసాద్ ,దాత డాక్టర్ చింతన్న కుటుంబ సభ్యులు రెవరెండ్ శోభ రాణి, డాక్టర్ మనోహర్ గాంధీ, డాక్టర్ లాలస, డాక్టర్ మనోవాణి, కళా వతి, శశికళ,తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మల శ్రీధర్ డబ్బుతో... గౌనివారిపల్లి గుంతలు పూడ్చివేత

**- మరమ్మతుల ఖర్చు రూ.22 వేలు గ్రామ పెద్దలకు అందజేత**

**గోరంట్ల, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



రోడ్డు మరమ్మతుల కోసం నగదు అందజేస్తున్న నిమ్మల శ్రీధర్

గోరంట్ల మండలంలో పట్టణవాసులైన పల్లె వాసులైన స్థానికంగా సమస్యలు ఉన్నాయని ఎవరైనా సాయం అభ్యర్థిస్తే అనుకున్నదే తడవుగా స్పందించి వారికి సాయం అందిస్తున్నాడు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, సమాజ సేవకులు నిమ్మల శ్రీధర్. ఇందులో భాగంగానే మండలంలోని గౌనివారిపల్లి పంచాయతీ కేంద్రం నుంచి కదిరి గోరంట్ల ప్రధాన రహదారి వరకు ప్రధానమైన పల్లె రోడ్డు గోతులమయమై రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఉందని అలాంటి రోడ్డు మరమ్మతులు చేపట్టాలంటే జెసిబి యంత్రానికి 22 వేలు ఖర్చు అవుతుందని గ్రామ పెద్దలు టిడిపి మండల సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్ దృష్టికి తీసుకురావడంతో అది ప్రధానమైన సమస్యగా భావించిన నిమ్మల శ్రీధర్ మంత్రి సవితమ్మ సూచనతో అక్కడికక్కడే సాయం అందించడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, మాజీ ఎంపిటిసి నాగభూషణ, రోహిత్ తదితరుల చేతికి రోడ్డు మరమ్మతులకై నగదు అందజేసి సమాజ సేవపై తనకున్న బాధ్యతను, పార్టీ నాయకులపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు సీనపల్లి రవి, మామిడికాయల హరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి .మంత్రి సవిత

సోమందేపల్లి డిసెంబర్ 27 ప్రభాత వార్త

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి సవితమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను , అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుకెళ్లాలని అదేవిదంగా ప్రజల సమస్యలు తెలుసు కొని పరిష్కరించాలని నాయకులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. కార్యక్ర మంలో సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరాముడు వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు ,హిందూపురం పార్లమెంట్ నాయకులు నీరగంటి చంద్ర, మండల కన్వీనర్ వెంకటేష్, టౌన్ కన్వీనర్ వడ్డె సూరి,నాయకులు సిద్ధ లింగప్ప, చాకర్లపల్లి శ్రీరాములు, చల్లపల్లి రామ కృష్ణ, ఆకుల రమణ, భాన ుకీర్తి, వడ్డే శివప్ప, శివశంకర్ యాదవ్, డీలర్ రమేష్ యాదవ్, కందిపర్తి శ్రీనివా సరెడ్డి, అమర్నాథ్ యాదవ్, డీలర్ బాలు, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న మంత్రి సవిత

# ఒక వర్గాన్ని కించ పరచాలని ఆలోచన మాకు ఎప్పుడు ఉండదు

## - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయం వద్ద నియోజకవర్గంలోని అన్ని పోలీస్‌స్టేషన్లకు వాహనాలు అప్పజెప్పే క్రమంలో నరసింహస్వామి గుడి ఆవరణంలో పూజలు చేసి తర్వాత గుడిబయట సర్వమత ప్రార్థనలు చేయించి అప్పజెప్పాలన్న ఆలోచనతో కార్యక్రమాలను నిర్వహించినట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శని వారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పోలీసులకు వాహనాలు సమకూర్చే విషయంలో కొంత మంది దాతలు సిఎస్ఆర్ నిధులతో సమకూ ర్చడం జరిగిందన్నారు. ఆ వాహనాలను గుడి ఆవరణలో పూజలు చేసి జిల్లా ఎస్పీకి అప్పజెప్పాలన్న ఆలోచనతో కార్యక్రమం చేశాము తప్పా ఎవరిని నొప్పించేందుకు క ఆదన్నారు. అందులో భాగంగానే మొదట స్వామివారి వద్ద పూజలు చేసి తర్వాత గుడి బయట సర్వ మత ప్రార్థనలు చేసినప్పుడు వాటిపై సామాజిక మాధ్యమాల్లో చర్చకు తెరలేపారన్నారు. ఒక దార్మిక సంస్థను నొప్పించాలన్న ఉద్దేశ్యం తోనూ, ఏ ధర్మానికి వ్యతిరేకంగా ప్రవర్తిం చాలన్న ఆలోచనతో తాను చేయలే దని వివరించారు. అన్యమత ప్రచారం చేయాలనిగాని, గుడి ఆవరణలో ఏ రకమైనటువంటి కార్యక్రమాలు చేయలేద న్నారు. ఎమ్మెల్యేగా తాను, ఎస్పీ అడిషనల్ ఎస్పీలతో కలిసి ఆలయంలో పూజలు నిర్వహించుకుని వచ్చామన్నారు. ఒక మంచి ఆలో చనతో చేసినటు వంటి కార్యక్రమాన్ని అపార్థం చేసుకోవద్దన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు కూడా అన్ని వర్గాల పండుగల్లో భాగస్వామ్యంతో చేసు కునేటువంటి మనస్తత్వం కలిగిన వారని, కుల మతాలకు అతీతంగా వినాయక చవితి, నరసింహస్వామి తిరుణాళ్ల ఉత్సవాల్లో భాగస్వామ్యం పంచుకు న్నటువంటి వ్యక్తులమన్నారు. సర్వమత ప్రార్థనలు అనేవి ప్రజా జీవితంలో ఒక భాగస్వామ్యం ఉంటు ందని, భవిష్యత్తులో నిర్వహించాల్సి వస్తే మీరు ఎక్క డైతే నొప్పిపడ్డారో, మిమ్మల్ని భవిష్యత్తులో నొప్పించే కార్యక్రమాలు చేయ బోనని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతి నిధి రాజశేఖ ర్‌బాబు, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

# రూ.30 కోట్ల నరేగా నిధులతో సీసీ, తారు రోడ్లు

## సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం లో ఏడాదిన్నర కాలంలో రూ.30 కోట్ల నరేగా నిధులతో సిసి,తారు రోడ్లు నిర్మించినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం మండల పరిధి మల్లాపురం గ్రామ పంచాయితీ పరిధిలో రామకృష్ణ వృద్ధాశ్రమంలో శనివారం ఆయన సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పల్లె పండగ పేరుతో పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గత ఏడాది సంక్రాంతి సంద ర్భంగా పెద్ద ఎత్తున సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. రాయ దుర్గం నియోజకవర్గంలోనే రూ.18.85 కోట్ల పనులను చేపట్టడం జరిగిం దనీ, పల్లె పండుగ 2 పేరుతో మరో రూ.8.35కోట్లతో అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టమన్నారు. తాజాగా రూ.2.70 కోట్ల ఖర్చు చేసే సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేసామన్నారు. వివిధ గ్రామాల్లో చేపడుతున్న 74 పనులను ఈరోజు రాయదుర్గం రూరల్ మండ లంలో భూమి పూజ చేశామని తెలియజేశారు. మొత్తం మీద ఏడాదిన్నర కాలంలో రూ.30 కోట్ల సిసి, తారు రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద మాత్రమే చేపట్టి నట్లు వివరించారు. ఇతర నియోజకవర్గాల కంటే మనకు ఎక్కువ నిధులి స్తూ ప్రోత్సహిస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నా యుడుకు రాయదుర్గం ని యో జక వర్గ ప్రజల పక్షాన కృ తజ్ఞతలు తెలియ జేశారు. చం ద్రబాబు ఆశీస్సులతో రాను న్న మూడున్నర సంవత్సరాల కాలం లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్ర మాలకు నిధులు తీసుకొ చ్చి రాయదుర్గం నియోజక వర్గం ముందుకు నడిపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమ ంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, వాల్మీకి సిద్దప్ప, కాటా వెంకటేశులు, సోము, రాజశేఖర్, వన్నూరుస్వామి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తాం

## - గురుకులం పాఠశాలలో నెలకొన్న సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరిస్తా

## - విద్యార్థులతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకు లం పాఠశాలను ఎమ్మెల్యే, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్పలు పరిశీలిం చారు. విద్యార్థులతో మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. పాఠశాలలో నెలకొన్న అన్ని సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరి స్తామని విద్యార్థులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇటీవల కుళ్లిన కూరగాయలు, పురు గులు పట్టిన ఆహారం వడ్డించడంపై వెంటనే స్పందించి సంబంధిత కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ప్రిన్సిపాల్‌పై శాఖ పరమైన చర్యలు చేపట్టామని, అంతటితో మా బాధ్యత అయిపోదని, ఈ నెల 29లోపు పాఠశాలలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, విద్యార్థుల సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముం దుకు పోతోందని ఎమ్మెల్యే స్ప ష్టం చేశారు. తాము ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్క రించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

# దయా ఆధారిత గ్రౌండ్ అదాలత్..

## గుంతకల్ రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

గుంతకల్ రైల్వే, డిసెంబర్ 27 ప్రభాత వార్త

గుంతకల్ డివిజన్లో దయా గ్రౌండ్ అదాలత్‌ను రైల్వే మీటింగ్ హాల్ నందు నిర్వహించారు.ఈ అదాలత్‌కు 21 కుటుంబాలు హాజరయ్యారు. అదాలత్‌కు డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ ప్రజా కేంద్రీకృతమైన ప్రత్యేకమైన కార్యక్రమం అన్నారు. డీఆర్ఎం గుప్తా ప్రతి కుటుంబాలతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. వారి కేసుల స్థితిగతులపై విచారణ చేశారు. పూర్తి పరిపాలనా సహాయం మరియు మార్గనిర్దేశం అందిస్తామని కుటుంబ సభ్యులకు ఆయన భరోసా ఇచ్చారు. దయా ఆధారిత నియామకాలలో పాటించాల్సిన విధానాలపై కుటుంబాలకు వివరంగా అవ గాహన కల్పించారు. అలాగే తప్పుడు హామీలు లేదా త ప్పుదారి పట్టించే ఉద్యోగు లు, వ్యక్తుల పట్ల అప్రమ త్తంగా ఉండాలని వారికి సూ చించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ బ్రాంచ్ అధికారి ప్ర సాద్, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



దయా ఆధారిత నియామకాలలో పాల్గొన్న.. గుప్తా

# రాష్ట్రస్థాయి సైన్స్ క్విజ్ పోటీలో విజేత దీక్షిత

అగళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

కౌశల్-2025 రాష్ట్రస్థాయి సైన్స్ క్విజ్ పోటీల్లో శ్రీ సత్యసాయి జిల్లా నుంచి క్విజ్ పోటీల్లో పాల్గొన్న దీక్షిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అగళిలో పాల్గొని రాష్ట్రస్థాయిలో 4వ స్థానంలో విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన దీక్షితకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాద వ్ చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంది. కౌశల్ రాష్ట్రస్థాయి మెమెంటోను కూడా బహుకరించారు. ఇలా రాష్ట్రస్థాయిలో విజేత లుగా నిలిచిన దీక్షితను ఎంఈఓ కృష్ణమూర్తిరాజు, ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు ప్రధానోపాధ్యా యులు మస్తాన్‌ఖాన్, గైడ్ టీచర్ షబ్బీర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని ప్రతిభను ప్రశం సించి అబి నందనలు తెలిపా రు. మారు మూల ప్రాంతంలో చదు వుతూ రాష్ట్ర స్థాయి లో సత్తా చాట డం పైన హర్షం వ్యక్తం చేశారు.



మంత్రి సత్యకుమార్ యాదవ్ నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

# మహిళలు లక్షాధికారులు కావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు తపన

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ప్రతి మహిళ ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు తపన అని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శనివా రం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే య క్యాంపు కార్యాలయంలో స్టార్టప్ విలేజ్ ఎంటర్‌ప్రన్యూర్ కార్యక్రమంపై వెలుగు సిబ్బంది ప్రాజెక్టు డైరెక్టర్లతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రివ్యూ సమావేశం నిర్వహించారు. వెలుగు సెర్ప్ ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలో ఒక ఎంట ర్‌ప్రెన్యూర్ ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని, ఆ విధం గా కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్క సిఆర్‌పి గ్రామంలో ఔత్సా హికులైన ఎంటర్ ప్రెన్యూర్‌లను గుర్తించి అవగాహన కల్పించి ఏర్పాటు చేసు కునే వ్యాపారంపై శిక్షణ ఇప్పించి యూనిట్లను గ్రౌండ్ చేయాలన్నారు. గ్రామంలో ఎ లాంటి సమస్యలు ఉన్నా ప్ర భుత్వం దృష్టికి తీసుకురావా లని ప్రజలకు మెరుగైన సేవల ను అందించడానికి కూటమి ప్రభుత్వం ఉందని ఆమె తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# 5వ వార్డులో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా వార్డులోని ప్రజలు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో ఎమ్మెల్యేకు సమర్పించారు. పరిష్కరించే సమస్యలను అక్కడికక్కడే అధికారు లను ఆదేశించి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్, ఆర్‌డిఓ వివిఎస్ శర్మ, తహశీల్దారు మురళీ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, స్వచ్ఛాంధ్ర రాష్ట్ర కమిషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

# భావితరాల పిల్లల చదువుకు,ఆరోగ్యానికి పునాది అంగన్వాడీలు

## పెండింగ్‌లో ఉన్న అన్ని అంగన్వాడీ భవనాల నిర్మాణాలు పూర్తి చేస్తాం - అంగన్వాడీలకు సెల్ ఫోన్ పంపిణీ చేసిన మంత్రి సవిత



మాట్లాడుతున్న మంత్రి సవిత



అంగన్వాడీలకు సెల్ ఫోన్లు పంపిణీ చేస్తున్న మంత్రి



అంగన్వాడీలకు ని యామక పత్రాలు అందజేస్తున్న మంత్రి

పెనుకొండ డిసెంబర్ 27 (ప్రభాతవార్త)

భావితరాల పిల్లల భవిష్యత్ చదువుకు,ఆరోగ్యానికి పునాది అంగన్వాడీలని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ పట్టణం లోని క్యాంపు కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గ వ్యాప్త ంగా ఉన్న 459మంది అంగన్వాడీ వర్క ర్లకు5జీ సామ్సంగ్ ఫోన్‌లను అందచేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 57 మంది అంగన్వాడీ మినీ వర్కర్లను మెయిన్ వర్కర్‌గా ఉన్నతీకరించారు. వారికి ధ్రువీకరణ పత్రాలు మంత్రి సవితమ్మ అందజే శారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ గర్భిణులు, బాలిం తలు,చిన్నారులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్‌లను పంపిణీ చేయడం జరుగు తోందని తెలిపారు. అంగన్వాడీలు ప్రతి రోజూ బాలసంజీవని,పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన తదితర యాప్‌లలో పిల్లల పోషణ,బరువు,ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయాల న్నారు. పిల్లలకు మరో తల్లిలాగా అన్నీ నేర్పేది అంగన్వాడీలేనన్నారు. అంగ న్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని తెలిపారు. నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని అంగ న్వాడీ భవనాలను పూర్తి చేస్తా మని తెలిపారు.అదేవిధంగా బాల్య వివాహాలపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిం చి బాల్య వివాహాలను అరికట్టాలని మంత్రి సవిత తెలిపా రు. ఈకార్యక్ర మంలో ఐసిడిఎస్ పిడి ప్రమీల, సిడిపివోలు ధనలక్ష్మి, శాంత లక్ష్మి, సూపర్వైజర్లు నియోజకవర్గంలోని అంగన్వాడీలు, కూటమి నాయకులు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, వాల్మీకి కార్పొరే షన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి బీచగానిపల్లి సర్పంచ్ బాలాజీ,మండల కన్వీనర్లు ఈశ్వర్ ప్రసాద్ , వెంకటేశులు, గోవిందరెడ్డి, నరహరి,మాజీ మండల కన్వీనర్ సిద్దయ్య, మాజీ జెడ్పిటిసి రామకృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షురాలు రవణమ్మ, టిడిపి మహిళా నాయకురాలు చంద్ర కాంతమ్మ, నాయకులు గుట్టూరు సూర్యనారాయణ, ట్రైలర్ ఆంజనే యులు, కంబాలపల్లి సర్పంచ్ మంజునాథ్ ,తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నగర్ రోడ్డు లో రూ.8.30లక్షలతో ఫుట్ పాత్ నిర్మాణానికి భూమి పూజ

## సుందర అనంతగా నగరాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యమన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

అనంతపురం నగరాన్ని సుందరంగా మార్చేందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఎక్కడిక్కడ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టగా.. తాజాగా ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్‌ల నిర్మాణం చేపట్టారు. శని వారం నగరంలో ఉమానగర్ లో ఫుట్ పాత్ నిర్మాణానికి భూమి పూజ చేశా రు. మల్లాలమ్మ గుడి నుండి త్రివేణి టాకీస్ బ్రిడ్జ్ వరకు ఫుట్ పాత్ నిర్మా ణానికి రూ.8.30లక్షలతో పనులు ప్రారంభించాడు. నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మార్కెట్ యా ర్డ్ చైర్మన్ బల్లా పల్లవి, అధికారులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ రోజు రోజుకీ పెరుగుతోందని..ఈక్రమంలో ప్రతి మార్గంలో ఫుట్ పాత్‌ల అవసరం చా లా ఉందన్నారు. అందుకే వీటి నిర్మా ణం చేపట్టినట్లు తెలిపారు. రోడ్డుకు ఇరు వైపులా ఫుట్ పాత్‌లు, డివైడర్ల మధ్య మొక్కల పెంపకం చేపడు తు న్నామన్నారు. నగరాన్ని సుందరంగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకు ం టున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కా ర్యక్రమంలో టిడిపి నాయకులు, డైరె క్టర్లు పరమేష్, బెస్త పవన్, సుంకన్న పాల్గొన్నారు.



ఫుట్ పాత్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

# కోర్టు ఆదేశాలు పాటించి న్యాయం చేయండి - కలెక్టర్‌ను కోరిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

భూ వివాదంలో చట్టపరంగా అన్ని అనుమతులు ఉన్నాయని కోర్టు కూడా స్టేటస్‌కో ఇచ్చిందని, కోర్టు ఆదేశాలను పాటించి రైతుకు న్యాయం చయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాధిత రైతు జయప్రకాష్ వారి కుటుంబీకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ఞు కోరారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ..నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు మండలం వేల్పుడుగు గ్రామ ంలో వైసిపి కీలక నానయకులు లత్తవరం గోవిందు అల్లుడైన జయకు మాఆర్ 141 సర్వే నెంబర్‌లో 21 ఎకరాల భూమిని 2003లో కొనుగోలు చేశార న్నారు. పాస్ బుక్కు లతోపాటు అన్ని హక్కులు జయకుమార్ పేరిటే రెవె న్యూ రికార్డుల్లో ఉన్నాయన్నారు. అ యినప్పటికీ రాజకీయ కక్ష సాధిం పు లో భాగంగా ఆ భూమిలోకి వెళ్లకుం డా సాగు చేసిన కంది పం ట ను కోయనీ యకుండా అడ్డు పడుతున్నారని కలెక్టర్‌కు వివ రించారు. కావున రికార్డులను పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.



కలెక్టర్‌కు విన్నవిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

# రచనా రంగంలో సత్తా చాటుతున్న అనంత యువ రచయిత

## - షార్ట్ ఫిల్మ్స్ లోనూ రాణిస్తున్న వైనం.. - మట్టిలోనే మాణిక్యాలు పుడతాయన్న మాటకి నిదర్శనం ఆ యువకుడు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

తెలుగుభాష కనుమరుగవుతున్న ఈ కాలంలో చిన్నప్పటి నుండే తెలుగు భాషపై మక్కువతో కథలు,కవితలు, నాటకాలలో ఆసక్తి కనబరుస్తూ అనేక కథా పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచాడు అనంతపురానికి చెందిన యువ రచయిత క్రాంతి కుమార్. కాగా మీడియాతో మాట్లాడుతూ తనకు చిన్నప్పటి నుండే కథలు రాయడం అలవాటుగా మారిందని ఎప్పటికైనా సినిమా రంగంలో ఒక మంచిరచయితగా ఎదగాలన్న ఆశయంతో ఎన్నో కథలు రాయడం జరిగిందని కానీ కుటుంబ పరిస్థితుల రీత్యా ఒక సాధారణ ఆర్టీసీ డ్రైవర్ కొడుకు అయిన క్రాంతి కుమార్ తన రచనలవల్ల తనచదువుకి ఇబ్బంది కలుగుతుంద న్న భయంతో పూర్తిగా చదువుపై దృష్టి సారించి ఉద్యోగం లో చేరడం జరిగిందని చెప్పారు, కానీ ఉద్యోగం చేరిన తర్వాత కూడా తనకి రచనలపై ఆసక్తి తగ్గకపోవడంతో తిరిగిరాయడం ప్రారంభిం చానని అదేసమయంలో రకరకాల ఆన్లైన్ వెబ్సై ట్లలో తెలుగు రచనలు ప్రచురించడం ప్రారంభిం చానని మీడియాకి తెలిపారు, కాగా 2021 వ సంవత్సరంలో ప్రతిలిపి అనే తెలుగు సాహితీ వెబ్ సైట్ వారు నిర్వహించిన డైరీ 2021 పోటీల్లో ఉత్తమ రచయి తగా నగదు బహుమతి తో పాటు అవార్డు కూడా అందుకోవడం జరిగింద ని తెలిపారు, అదే క్రమంలో వివిధ పోటీ ల్లో పాల్గొని అవార్డులు అందుకున్నట్లు తెలిపా రు, ఇప్పటి దాకా దాదా పు వందకు పైగా కథ లు,కవితలు, నాటకాలు ప్రచురించానని, అంతే కాకుండా షార్ట్ ఫిల్మ్స్ రంగంలోనూ రచయిత గా ప్రత్యేక గుర్తింపు పొందానని, తాను రచించిన నేను సిన్స్ 1986,డైరీ పేజీ నెంబర్ 99, నషాతో ఉషా, రూం నెంబర్ 408 లాంటి లఘు చిత్రాలు యుట్యూబ్ లో రిలీజ్ అయ్యాయని తెలిపారు, భవిషత్తులో గొప్ప రచయితగా పేరు సంపాదించడమే తన లక్ష్యమని మీడియాకి తెలిపారు, అదే విధంగా క్రాంతి కుమార్ కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ తను చిన్నప్పటి నుండీ ఎంతో కష్టపడి వివిధ అంశాల మీద కథలు రాసేవాడని, కానీ కుటుంబ సమస్యల రీత్యా తనను ప్రోత్సహించ లేకపో యామని అయినప్పటికీ తాను బాగా చదువుకుని ఇప్పుడు సుజుకి షోరూం నందు మేనేజర్ గా ఉద్యోగం చేస్తూనే రచనల్లోనూ, సినిమా రంగంలోనూ రాణించడం తమకి గర్వంగా ఉందని, భవిష్యత్తులో గొప్ప రచయితగా తను మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.





రచయితగా అవార్డు అందుకున్న క్రాంతి కుమార్(ఫైల్‌ఫోటో), మాట్లాడుతున్న క్రాంతి కుమార్

# పారదర్శకంగా క్రీడా కారుల ఎంపిక చేపడుతాం

## - తల్లిదండ్రుల సహకారం అవసరం - ఏడిసిఏ అధ్యక్షులు శ్రీనాథ్

అనంతపురం సిటీ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

క్రికెట్ క్రీడా కారుల ఎంపికలో పారదర్శకతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని అనంతపురం జిల్లా క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీనాథ్ పేర్కొన్నారు. ఆర్డిటి క్రీడా మైదానంలో శనివారం జిల్లా క్రికెట్ క్రీడా కారుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఏడిసిఏ అధ్యక్షులు శ్రీనాథ్, కార్యదర్శి యుగంధర్‌రెడ్డితోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా అధ్యక్షులు శ్రీనాథ్ మాట్లాడుతూ.. ప్రతిభ ఆధారంగానే క్రీడాకా రుల ను ఎంపిక చేయాలన్న సంకల్పంతో తమ కమిటీ పని చేస్తుందన్నారు. ప్రధా నంగా క్రీడాకారుల ఎంపికలో ఏసిఏ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

అదే విధంగా తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆయన సూచించారు. ప్రధానంగా అండర్-12 జట్టు ఎంపి కలోనే ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో అన్ని అసోషియేషన్ కేంద్రా లలోనూ మ్యాచ్‌లను నిర్వహి ంచి ప్రతిభ కనబర్చిన క్రీడా కారులతో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహించి పూర్తి ప్రతిభ ఆధారంగానే జిల్లా జట్టు ఎంపిక చేసేలా చర్యలు చేపడుతామని భరోసా ఇచ్చారు. అయితే కొందరు నకిలీ సర్టిఫికెట్లతో వయస్సును తగ్గిస్తు న్నారని కొందరు తల్లిదండ్రులు చేసిన ఫిర్యా దుపై వారు స్పందిస్తూ అలాంటి వాటిపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లా నుంచి బలమైన జట్టునే ఎంపిక చేస్తామని, ఎంపిక కమిటీలో సీనియర్ క్రీడా కారుల సమక్షంలోనే నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు తీసు కొచ్చిన అం శాలను పరిశీలిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పలు అసోషియేషన్‌ల సభ్యులతోపాటు సీనియర్ క్రీడాకారులు పెద్ద ఎత్తున క్రీడా కారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏడిసిఏ అధ్యక్షులు శ్రీనాథ్

# అక్రమ అరెస్టుపై వైసిపి నేతల ఆందోళన

## - రాజకీయ కక్ష సాధింపులను ఉపేక్షించం - అధికార పార్టీ దౌర్జన్యాలపై వైసిపి నేతల ఆందోళన - పోలీస్‌స్టేషన్ ఎదుట బైటాయింపు

అనంతపురం సిటీ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

వైసిపి నాయకుడు అక్రమ అరెస్టుపై వైసిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. నగరంలోని గుల్జారిపేటకు చెందిన వైసిపి స్థానిక కార్పోరేటర్ ముంతాజ్‌బేగం కుమారుడు దాదును పోలీసులు అరెస్టు చేశారు. గుల్జారు పేటలో ఈ అరెస్టుపై వైసిపి నేతలు ఆగ్ర హం వ్యక్తం చేస్తూ నగరంలోని 2వ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టి ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నేతలు మాట్లాడుతూ.. నగ రంలోని గుల్జారి పేటలో రోడ్డు, డ్రైనేజీల నిర్మాణంలో భాగంగాఆ కాలు వపై ఉన్న ఆక్రమణలను కాంట్రాక్టర్‌తో కలిసి నగరపాలక అధికారులు తొలగి ంచారన్నారు. అదేసమయంలో కాలువపై ఉన్న టిడిపి జెండా దిమ్మెను కూడా తొలగించారు. అయితే రాజకీయ కక్ష సాధింపులో భాగంగా టిడిపి నేతల ఫి ర్యాదుతో వైసిపి మైనార్టీ నేత దాదును పోలీసులు అక్రమంగా అరెస్టు చేశా రని ఆరోపించారు. అక్రమంగా అరెస్టు చేసిన దాదును విడుదల చేయాలం టూ పెద్ద ఎత్తున పార్టీ నేతలు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. వైసిపి నేతల ధర్నాతో నగరం లోని పలువురు సిఐలు అక్కడికి చేరుకున్నారు. ఒకానొక దశలో పోలీసులకు వైసిపి నేతలకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వి వా దం చోటు చేసుకుని పరిస్థితి అ దుపుతప్పేలా ఏర్పడింది. దీం తో నగర డిఎస్పీ శ్రీనివాస్‌రావు అక్కడికి చేరుకుని వైసిపి నేతలతో చర్చిం చారు. అరెస్టు చేసిన దాదును కోర్టులో ప్రవేశ పెడుతామని హామీ ఇవ్వడంతో వైసిపి నేతలు ధర్నా విరమించారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహి త్య, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్, నగరా ధ్యక్షులు చింత సోమవేఖర్ రెడ్డి, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు సాకే చం ద్రశేఖర్, సైఫుల్లా బేగ్, శ్రీదేవి, అమర్‌నాథ్‌రెడ్డిలతోపాటు పెద్ద ఎత్తున పార్టీ నేతలు పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్ ఎదుట బైటాయించిన వైసిపి నేతలు